

లక్ష్మీ బాలాజీ రైస్ మిల్ సీజ్ చేసి రైతులకు న్యాయం చేయండి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇబ్రహీం బాదు దగ్గర ఉన్న లక్ష్మీ బాలాజీ రైస్ మిల్లు సీజ్ చేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింహులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేయమని ఆదేశించడంతో ఇబ్రహీంబాద్, హన్వాడ, కోయిలకొండ మండలాలల్లోని వివిధ గ్రామాల రైతులు నుండి కెపి కొనుగోలు కేంద్రాల ద్వారా ఆ రైస్ మిల్ యజమాన్యం ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కానీ తూకం అయినా తర్వాత ధాన్యాన్ని రైస్ మిల్లు దగ్గరికి తీసుకువెళ్లగా తూకాలు వేసి బరువు తగ్గించి డీడీలు రాసిస్తున్నారని వారు ఆరోపించారు. దాదాపు 18 మంది రైతులు 40 వేలకు పైగా ఇప్పటికే ఈ రైస్ మిల్ యజమాన్యం మోసాలకు బలైపోయారని వారు ఆరోపించారు. కార్యక్రమంలో లక్ష్మణ్ రాజు శివ పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- బాలానగర్



రాజాపూర్ మండలంలోని బీబీనగర్ గ్రామపంచాయతీ సేవ్య నాయక్ తండాకు చెందిన జాటవత్ బాలు నాయక్ కూతురు నందిని వివాహానికి టిఆర్ఎస్ పార్టీయువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సోమవారం 10,000/-రూపాయల ఆర్థిక సాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవింద్ నాయక్, మండల టిఆర్ఎస్ పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్ నాయకులు రాజు నాయక్, గోవింద్ నాయక్, బాలు నాయక్, గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. .

నకిలీ విత్తన మాఫియా ?

- ప్యాకెట్లు ఒరిజనల్... విత్తనాలు డుప్లికేట్
- విత్తన బాండాగారం ఏది
- పత్తి, మిర్చి విత్తనాలలోనే నకిలీ అధికం
- మాఫియా చేతిలో విత్తనం
- సరిహద్దు రాష్ట్రాల నుండి దిగుమతి
- జడ్చర్ల, భూత్పూర్, వనపర్తి, గద్వాల కేంద్రాలుగా అమ్మకాలు
- పట్టని నిఘావిభాగం



మరో వారం రోజుల్లో ఖరీఫ్ మొదలవుతుండగా అప్పుడే నకిలీ విత్తన మాఫియా జిల్లాలో చెలరేగిపోతుంది. గుట్టుచప్పుడు కాకుండా పక్క రాష్ట్రాల నుండి గుర్తింపు లేని విత్తనాలు దిగుమతి అవుతున్నాయి. భూత్పూరు, జడ్చర్ల, వనపర్తి, గద్వాల వంటి ప్రాంతాల నుండి వచ్చే నకిలీ విత్తనాలపై అధికారుల నిఘా కరువయ్యింది. దీంతో సరైన దిగుబడి రాక రైతులు నిలువునా నష్టపోతున్నారు. ఒరిజనల్ ప్యాకెట్లలో డుప్లికేట్ విత్తనాలు పోసి అమ్ముతున్నారు. విత్తన బాండాగారంగా ఏర్పాటు చేసి నకిలీ బెడదనుండి కాపాడాలని రైతులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కర్నూల్, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి నకిలీ విత్తనాలుయ సరిహద్దులు దాటి ఉమ్మడి ఉమ్మడి జిల్లాకు చేరుకుంటున్నాయి. సరిహద్దుల్లో జాతీయ రహధారుల వెంటన సరైనయ నిఘా లేకపోవడం వల్ల ప్రతి ఏటా నకిలీ బెడద రైతును వెంటాడుతూనే ఉంది. ఇప్పటికే నకిలీ మాఫియా వనపర్తి, గద్వాల, జడ్చర్ల, బూత్పూరు, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాలలోకి వచ్చి లాడ్జింగ్‌లో తిష్టవేసినట్లు తెలుస్తోంది.నకిలీ మాఫియా కొంతమంది దళారి వ్యాపారులను రప్పించుకొని రహస్య ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. అమ్మకాల మీద కమీషన్ మాట్లాడుకొని రైతులకు విత్తనాలను కట్టబెడుతున్నారు. ఈవిషయం తెలిసినా...నిఘా , వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో బిజనపల్లి, బూత్పూరు వంటి ప్రాంతాలలో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. మూడేళ్ల కాలంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో 21, వనపర్తిలో 22, మహబూబ్‌నగర్‌లో 26, నారయణపేట, గద్వాలలో 27 చొప్పున నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశారు. సుమారు రూ. 50 లక్షల విలుల కలిగిన విత్తనాలను స్వాదీనం చేసుకున్నారు. జిల్లాలో 21 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా వివిధ రకాల విత్తనాలు 5 లక్షల క్వింటాళ్లు అవసరం ఉంటాయి. వర్షాదారం మీద సాగు చేసే పత్తి, మొక్క వంటి విత్తనాలు అధికంగా అవసరం ఉంటుంది. అమాయక రైతులను లక్ష్యంగా చేసుకొని నకిలీ విత్తనాలను అమ్ముతున్నారు. ముఖ్యంగా ఒరిజనల్ ప్యాకెట్‌లో డుప్లికేట్ విత్తనాలను అమ్ముతున్నారు. విత్తనాలు వేసిన తర్వాత మొలకెత్తకపోతేనే నకిలీని తెలుస్తోంది. అయితే అధికారులు నిఘా పెడితే నకిలీ మాఫియాను పట్టుకోవచ్చు. అధికారలు నకిలీ విత్తనాల ముఠాను పట్టుకొని నకిలీ బెడద నుండి రైతులను కాపాడాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

నకిలీ విత్తన మాఫియాను నియంత్రించాలి

జిల్లాలో నకిలీ విత్తన మాఫియా విచ్చలవిడిగా పెట్రేగి పోతుంది. ప్రతి ఏటా నకిలీ విత్తనాల చేత వేలాది మంది రైతులు నష్టాల పాలువుతున్నారు. రహస్యంగా జరిగే ఈ మాఫియా వ్యాపారాన్ని నిఘా అధికారులు దృష్టి సారించాలి. నకిలీ విత్తనాలు అమ్మె వ్యాపాలరుపై పిడీ యాక్టు నమోదు చేయాలి. లేనిచో రైతులు నిలువునా నష్టపోతారు.

జికె, ఈదన్న
రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, గద్వాల

నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

సాదారణంగా బిటి -2 విత్తనాలను కొనుగోలు చేయాల్సి ఉంది. బిటి -3 మనం అనుమతి ఇవ్వలేదు. వీటిని కొంతమంది తక్కువ ధరకు రైతులకు అమ్ముతారు. 2020 నుండి మేము పటిష్టమైన చర్యలు తీసుకొంటున్నాం. నకిలీ విత్తనాలు ఉన్నట్లు మాకు తెలిస్తే... పోలీసు, వ్యయసాయ అధికారుల సహకారంతో టాస్కిపోర్సు చేపడుతున్నాం. ముఖ్యంగా రైతులు రషీదు లేని విత్తనాలు గుర్తింపు లేనివాటిని ఖరీదు చేయరాదు. ముఖ్యంగా కొనుగోలు చేసిన తర్వాత ఖాళీ ప్యాకెట్లు, రషీదు బద్రంగా ఉంచుకోవాలి. పూత, ఖాతా, దిగుబడి రాకుంటే వెంటనే సంబందింత వ్యవసాయ అధికారులకు సమాచారం ఇస్తే... వెంటనే చర్యలు తీసుకుంటాం.

జిల్లా వ్యవసాయ అధికారి మహబూబ్‌నగర్

గ్రూప్ -4 పరీక్ష కేంద్ర్రాలను తనిఖీ చేయాలి

- జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



మహబూబ్ నగర్ : రానున్న గ్రూప్ 4 పరీక్ష కోసం ఏర్పాటు చేయను నా కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం అయన మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు,ఎం ఈ ఓ లు, ఇతర అధికారులతో గ్రూప్ -4 పరీక్షల నిర్వహణ విషయమై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్ -4 పరీక్షల కోసం టి ఎస్‌పిఎస్ ఇచ్చిన నిబంధనల ప్రకారం చెక్ మెమో ద్వారా అన్ని పరీక్ష కేంద్రాలను ముందే తనిఖీ చేయాలన్నారు. గ్రూప్ -1పరీక్షల సందర్భంగా ఏర్పాటుచేసిన కేంద్రాలతో పాటు, ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటుచేసిన పాఠశాలలు, కళాశాలలు సైతం తనిఖీ చేసి గ్రూప్ 4 పరీక్షలు రాసేందుకు అవసరమైన కేంద్రాలన్నింటిని సంసిద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు. అంతే కాక గ్రూప్ 4 పరీక్షలు ఎక్కువమంది రాస్తున్నందున జిల్లా కేంద్రంతోపాటు, మండల కేంద్రాలలో సైతం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, కలెక్టర్ తెలిపారు. అందువల్ల ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఎంపీ ఓల సేవలను కూడా వినియోగించుకోవడం జరుగుతుందని, తహసిల్దారులు ఈ మొత్తం కేంద్రాల బాధ్యతను చూడాలని, మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణను నిర్వహించాలని, ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్ లతో ముందే మాట్లాడి పరీక్ష కేంద్రాలలో అవసరమైన సామాగ్రి, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, వంటి వాటిని ముందే సిద్ధం చేసుకుని పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రూప్- 4 పరీక్షలకు ఎంపిక చేసిన పరిష కేంద్రాలు, ఇతర సమాచారాన్ని సోమవారం సాయంత్రంలోగా తన సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు .ఇటీవల 45 కేంద్రాలలో గ్రూప్ -1పరీక్షలు నిర్వహించినందున కొత్తగా ఏర్పాటు చేస్తున్న కేంద్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంపీఓలు కేంద్రాలకు వెళ్లి అన్ని వివరాలను సమర్పించాలని, పరీక్షల సందర్భంగా ఏదైనా కేంద్రంలో పొరపాటు జరిగితే చర్యలు తీసుకుంటామని, అలాంటి అవకాశాలకు తావివ్వకుండా ప్రత్యేక అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

కాంగ్రెస్ బహిరంగ సభకు రాజస్థాన్ సీఎం రాక



నవ తెలంగాణ- జడ్చర్ల

కాంగ్రెస్ పార్టీ నాయకుడు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా ఈ నెల 25వ తేదీన జడ్చర్ల పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి తెలిపారు. సోమవారం ఆయన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అసెంబ్లీ ఇన్చార్జ్ అనిరుద్ రెడ్డిలతో కలిసి జడ్చర్ల డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చేందుకే భట్టి విక్రమార్క పాదయాత్ర చేయపడుతున్నట్టు తెలిపారు. గత మూడు రోజులుగా ఆయన ఆరోగ్యం సరిగా లేనందున వాయిదా పడిన పాదయాత్ర మంగళవారం నుండి తిరిగి ప్రారంభమవుతుందని ఈనెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జడ్చర్ల డిగ్రీ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

మంటల్లో స్కూల్ బస్ దగ్ధం

- ప్రమాదమా.. ఆకతాయిల పన..!

నవ తెలంగాణ-జడ్చర్ల



పాఠశాల ఆవరణంలో ఆపి ఉన్న స్కూల్ బస్సులు ఒకసారిగా మంటలు చెలరేగి బస్సు పూర్తిగా కాలిపోయిన సంఘటన సోమవారం జడ్చర్ల పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల బాధితుల కథనం వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని పద్మావతి కాలనీలో నిర్వహిస్తున్న అక్షర కాన్సెప్ట్ పాఠశాల చెందిన బస్సును వేసవి సెలవులు కావడంతో పాఠశాల ఆవరణంలో నిలిపి ఉంచారు. పాఠశాలకు దాదాపు మూడు బస్సులు ఉండగా అన్ని వరుసగా పార్కింగ్ చేశారు. సోమవారం సుమారు మూడు గంటల సమయంలో బస్సు ముందు భాగంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పొగలు బయటికి కమ్మడంతో స్థానికులు గుర్తించి పాఠశాల నిర్వాహకులకు సమాచారం అందించారు. అక్కడ చేరుకున్న పాఠశాల యాజమాన్యం పైపులతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తూ ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సకాలంలో అక్కడ చేరుకున్న ఫైర్ సిబ్బంది బస్సు మంటలను పూర్తిగా అర్పేసి మరో రెండు బస్సులకు ప్రమాదం జరగకుండా కాపాడారు. కాగా గతంలో కొందరు ఆకతాయిలు బస్సుల అద్దాలు పగలగొట్టడం బస్సుల సమీపంలోని మంటలు పెట్టడం చేశారని ప్రస్తుతం జరిగిన సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందా లేదా ఎవరైనా కావాలని చేశారా అని అనుమానాలు తలెత్తుతున్నాయని బాధితులు వాపోయారు.

డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలి

నవ తెలంగాణ - మిడ్జిల్

లైసెన్సీ ఉన్న డీలర్ దగ్గరనే విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు కచ్చితంగా తీసుకోవాలని నకిలీ విత్తనాలు అమితే లైసెన్స్ రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఏడిఏ సుధారాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్, రాణి పేటలో అజయ్ అజయ్ ఫర్టిలైజర్ దుకాణంలోని వివిధ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులో విత్తన దుఖానాలను రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీమ్ ఆకస్మిక తనికీలు చేపట్టారు. టాస్క్ ఫోర్స్ టీమ్ లో డి.సుధా రాణి బి.ప్రసన్న సీడ్ సర్టిఫికేషన్ ఫోర్స్ రవి కుమార్ సి.ఐ పోలీసులు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ పరిశీలించారు. పత్తి వితనలకు హైబ్రిడ్ టాలరెంట్ టెస్ట్ నిర్వహించారు. విత్తన డీలర్స్ విత్తన చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రైతులు విధిగా బిల్లు తీసుకోవాలనితెలిపారు. లైసెన్స్ ఉన్న వారి దేగరనే విత్తనాలను విక్రయి ంచాలన్నారు.ఈ కార్యక్రమంలో మిడ్జిల్ వ్యవసాయ అధికారి జి.సిదార్థ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో గల రాఘవేంద్ర ఫర్టిలైజర్ షాప్‌లో రాష్ట్రజిల్లా అధికారులు విత్తనాలను సోమవారం రాఘవేంద్ర ఫర్టిలైజర్ పి మల్లేష్ దుకాణాలను పరిశీలించారు. రాష్ట్ర విత్తనవిక్రియ కేంద్రం హైదరాబాద్ ఏడిఏ సుధారాణి మహబూబ్‌నగర్ సెంట్రల్ స్కీం ఇన్స్పెక్టర్ రవికుమార్,జడ్చర్ల ఏడిఏ ఆంజనేయులు, బాలానగర్ ఏవో ప్రశాంత్ రెడ్డి పలువురు విత్తన విత్తన దుకాణాలను తనిఖీ చేశారు.



గజిటెడ్ సంతకానికి రూ. 200లు

- అభివృద్ధి పేరిట దోపిడీ
- నిరుద్యోగులను తిప్పలు పెడుతున్న ఆసుపత్రి వర్గాలు



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

విద్యార్థులు ,నిరుద్యోగులు, రుణం కోసం దరఖాస్తులు చేసుకునే వారికి జిరాక్స్ ధృవపత్రాల మీద గజిటెడ్ సంతకాలు అవసరం ఉంటంది. ఉద్యోగం కోసం, ఆసుపత్రి పీజు రియం బర్సుమెంటు, ఎల్‌ఓసి, సిఎం రిలీఫ్ ఫండ్ ఇలా ఏదైనా జిరాక్స్ కాపీల మీద నిజమైనవో కాదోనని తెలియజేయడానికి గజిటెడ్ సంతకాలు చేయాల్సి ఉంది. అయితే ఇదే అదునుగా చూసి ఒక్కో సంత కానికి రూ. 200ల చొప్పున వసూలు చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ పేరుతో డబ్బులు వసూలు చేయడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. చేతిలో చిల్లి గవ్వలేక అవస్థలు పడుతున్న విద్యార్థులు, ఉన్న డబ్బంత కోచింగ్‌ల పేరుతో ఖర్చు చేస్తున్న నిరుద్యోగులు సంతరకాల కోసం వెలితే డబ్బులు తీసుకుంటున్నారు. నిధులు అవసరం ఉంటే దాతల దగ్గర నుండి సేకరించాలన్నారు. లేదా ఎస్‌ఆర్‌ఐ, పారిశ్రామిక వెత్తల నుండి స్వీకరించాలి తప్ప ఇలా నిరుద్యోగులు, విద్యార్థుల నుంచి వసూలు చేయడం భావ్యం కాదని కాంగ్రెస్ యువజన నాయకులు శివకాషి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా ఇటువంటి వసూళ్లను నిలిపేసి నిరుద్యోగులను ఇబ్బందులు కలగ జేయరాదు.లేనిచో ఆస్పత్రి ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

ప్రతి నెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

నవతెలంగాణ-మహబూబ్ నగర్



ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డేను ఎస్సీ, ఎస్టీ కాలనీలో నిర్వహిం చాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ ప్రతినిధి బృందం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 128 ప్రకారం గ్రామాలలో సివిల్ రైట్స్ డే ను ఎస్సీ, ఎస్టీ కాలనీలో నిర్వహించకుండా గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. సివిల్ రైట్స్ డే ముందు రోజు గ్రామంలో టామ్ టామ్ వేయించాలి. కుల వివక్షత అంటరానితనంపై చర్చించాలి. దేవాలయ ప్రవేశాలు సహం పంక్తి భోజనాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు టౌన్ నాయకులు వేణు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - బాలానగర్

రాజాపూర్ మండలంలో కుచ్చరకల్ గ్రామంలో ఎర్ర లక్ష్మమ్మ (80) ఆకస్మతుగా సోమవారం మరణించింది.మృతికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని సిఎల్ ఆర్యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధారాణి ఆనంద్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం, వార్డ్ మెంబెర్స్ .రాములు, శివలింగం,..మల్లేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు గౌడ్, కృష్ణయ్య, పార్టీ గ్రామ అధ్యక్షులు నాగేశ్వర్,పార్టీ రాజాపూర్ మండల బీసీ సెల్ ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, శేఖర్, యాదయ్య, సాయిలు, .బాలు,అభిజ్ఞాన్ గౌడ్, యువసేన సభ్యుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ పనులను వెంటనే నిలిపివేయాలి

- పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

గత కొన్ని రోజులుగా దేశాయిపల్లి ఫార్మా కంపెనీ నిలిపివేయాలని దేశాయి పల్లి ఎక్స్ రోడ్లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. విషయం పరిగి కొప్పుల మహేష్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి సోమవారం టీఎస్ ఏఐడిసి ఎండి వెంకట్ నర్సింహారెడ్డి కి ఫార్మా ఫ్యాక్టరీ మూసివేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం సమీపంలో ఉన్న ఫార్మా కంపెనీ ప్రజల ఆరోగ్యంతో పాటు వాతావరణం కూడా కలుషితమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి,సర్పంచ్ రఘు యాదవ్,కే ఎమ్ నారాయణ, కృష్ణ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

వంగూరు : రోడ్డు ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, గువ్వల బాలరాజు వంగూరు మండలంలోని ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన కొత్తూరి బాల్ లింగయ్య ఆదివారం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని సోమవారం వంగూరు మండలంలోని ఉమ్మాపూర్ గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట సర్పంచ్ అంజి యూత్ ధ్యక్షుడు దేవా తదితరులు ఉన్నారు.

పట్టణ అభివృద్ధే నాలక్ష్యం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



మహబూబ్ నగర్ పట్టణాన్ని అభివృద్ధి చేయ డమే నా లక్ష్యంగా పనిచేస్తున్నానని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ బీసీ కాలనీ రైల్వే గేటు సమీపంలో రూపాయలు 6 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను, జిల్లా కేంద్రంలోని ఏనుగొండ బీసీ కాలనిలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా ద్వాక్రా భవ నాన్ని మంత్రివర్యులు డా॥వి.శ్రీనివాస్ గౌడ్ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెనుకబడి ఉన్న మహబూబ్నగర్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపేందుకు నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధిని వేగ వంతంగా ముందుకు తీసుకెళుతున్న అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ కేసి. నర్సింహులు,కమిషనర్ ప్రదీప్ కుమార్, నాయకులు పెద్దగొల్ల నర్సిములు యాదవ్ ,పురుషోత్తం, శాంతిభూషన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,నాగేష్,పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలా సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



వీవోఎలా సమస్యలు పరిష్కరించాలి సోమవారం జిల్లా ప్రజావాణిని పురస్కరించుకొని కలెక్టరేట్ ముందు తెలంగాణ ఐకెపి వీవో ఏల సంఘం 36 రోజుల సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు.ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ వివోలకు కనీసవేతనా లు అమలుపరచాలన్నారు సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఐడి కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా సాధారణ బీమా 10 లక్షల అమలుపరచాలని, మహిళా గ్రూప్ సభ్యులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీనిధి డబ్బులు, అభయహస్తం డబ్బులు తిరిగి చెల్లించాలని, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో 36 రోజులుగా సమ్మె కొనసాగుతుందని .నేటికి కేసీఆర్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ధ్వజమెత్తారు .రాష్ట్రవ్యాప్తంగా వివోఏలు ఎన్నోసార్లు కలెక్టర్కు ఎమ్మెల్యేలకు మంత్రులకు డిఆర్డిఏ పీడీలకు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేదన్నారు..సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వశ్యాబేగం మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే 29న చలో హైదరాబాదు కమిషనర్ కార్యాలయం ముట్టడి చేస్తామని ఆమె హెచ్చరించారు .ఇందులో మహిళా గ్రూప్ సభ్యులు బీపీలు వివోఏలకు మద్దతుగా పాల్గొన్నారు కలెక్టరేట్ ముందు వినూత్నంగా పూలతో 36 రోజుల సమ్మెని పెద్ద అక్షరాలతో వ్రాసి నిరసన తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ గారికి వినతి పత్రం అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరగా ప్రభుత్వానికి నివేదిక ఇస్తానని తెలిపారు ఇందులో భీమయ్య శ్రీనివాసులు, అంజన్న, రమాదేవి ,కృష్ణయ్య, ,మల్లేష్ శ్రీలత,చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి, : కలెక్టర్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం మొత్తాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే దాన్యంపై ఏ రోజుకారోజు ఖచ్చితమైన నివేదికను సమర్పించాల్సిందిగా ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా వ్యవసాయ విస్తరణ అధికారులు నాణ్యత కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధ్రువీకరణ జారీచేయాలని, ఒకవేళ ఎవరైనా నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా లేని దాన్యాన్ని ధ్రువీకరించి నట్లయితే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రతిరోజు వస్తున్న ధాన్యంపై ఉదయం, సాయంత్రం ఖచ్చితమైన నివేదిక సమర్పించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. ప్రతిరోజు అక్కడక్కడ వర్షాలు పడుతున్నందున ఏరోజు ధాన్యాన్ని ఆరోజే కొనుగోలు చేసి పంపించాలని అన్నారు. జిల్లాలోని అన్ని మిల్లులలో వీఆర్‌ఏలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సీజన్ లో వర్షాలు,ఇతర సమస్యలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలను త్వరగా పూర్తి చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తాసీల్దారులు గ్రూప్ 4 పరీక్షలకు సంబంధించి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ప్రజల వద్ద నుండి భూములకు సంబంధించిన విషయాలు, వ్యక్తిగత అంశాలు, ఉద్యోగ, ఉపాధి కి సంబంధించిన అంశాల పై ప్రజలు ఫిర్యాదులను సమర్పించారు. కాగా చిన్నదర్పల్లి కి చెందిన రెండున్నర సంవత్సరాల ఓరుగంటి మధుర 11 జంతువులు, 8 పండ్లు, 10 పక్షులు ,7 వాహనాలు,5 ఆకారాలు, 5 జాతీయ సింబల్స్, 14 రాష్ట్రాలు వాటి రాజధానులు, 3 రైమ్స్, 1నుండి 10 అంకెలను రెండు సంవత్సరాల 7 నెలల వయసులోనే కంఠత చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ ఓరుగంటి మధురను అభినందించారు. అనంతరం భాగ్యరెడ్డి వర్మ 135 వ జయంతిని పురస్కరించుకొని ఎస్‌ఐసి మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు,జెడ్పి సీఈవో జ్యోతి ,ఆర్డిఓ అనిల్ కుమార్ , డిఆర్‌డిఓ యాదయ్య జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కేజీబీవీ,యూఆర్ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ - మహబూబ్ నగర్



కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, అర్బన్ రెసిడెన్సియల్ స్కూల్స్ లో పనిచేయుచున్న భోదన మరియు భోదనేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరానికి టీఎస యూటీఎఫ్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర పూర్వ కోశాధికారి ఎస్ కిష్టయ్య ప్రారంభోపన్యాసం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేష్, జిల్లా ప్రధానకార్యదర్శి కె. రవికుమార్ లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కేజీబివి మరియు యు ఆర్ ఎస్ సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలని కేజీబివి మరియు యుఆర్ఎస్‌లలో శ్రమ దోపిడి జరుగు తుందన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానం ఉండదని చెప్పినా అదే కొనసాగుతుందని అనాధ పిల్లలు మరియు వెనకబడిన బాలికలకు విద్యను అందించే విద్యాలయాల్లో రెగ్యులర్ పోస్టులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి సూచిక అని, అరకొర సదుపాయాలతో దుర్భర పరిస్థి తులను ఈ విద్యాలయాలు ఎదుర్కొ టుంన్నాయని తెలిపారు. హాస్టల్ ల్లో కేర్ టెకర్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అయినా సిబ్బంది అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని కాని వారి జీవితాలే ఉద్యోగ భద్రత లేకుండా ఉన్నాయని తెలిపారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని రకాల సెలవులను వర్తింపచేయాలని ఇంకా పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సమస్యలపై తక్షణం ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనిచో రాష్ట్ర కేంద్రంలో మహాధర్నా ను నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ ధర్నా శిభీరానికి వచ్చి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్. కురుమూర్తి, ఎస్.ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత చారి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేష్, జిల్లాప్రధాన కార్యదర్శి కె. రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. కిష్టయ్య జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, జిల్లా కోశాధికారి భాస్కర్, జిల్లా కార్యదర్శులు హేమంత్ కుమార్, అజయ్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుజయంతి కేజీబివి ఉపాధ్యాయులు నాగరాణి, సునీత, స్వర్ణగౌరి, లక్ష్మి బాయ్, జ్ఞానేశ్వరి, విజయలక్ష్మి,కవిత, శశిరేఖ, శోభ, లక్ష్మి, కళ్యాణి,త్రివేణి,రాధిక, ఇందిర,యుఆర్ఎస్ ఉపాధ్యాయులు బాలస్వామి, తిరుపతయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్



ఆత్మకూరు : గత వారంలో విడుదలైన సీబీఎస్సీ 10వ తరగతి ఫలితాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అత్యధిక మార్కులు సాధించిన ఎంవీ.రామన్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థు లకు కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులకుపై చదువులో మరెన్నో ఉన్నత మైన ర్యాంకు సాధిం చాలని లక్ష్యంతో ముందుకు సాగాలని విద్యార్థులకు మార్గ దర్శనం చేశారు. తన చిన్ననాటి విద్యార్థి దశ జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. ప్రతి విద్యార్థి కూడా ఇష్టంతో చదివి ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు, ప్రాంతానికి , దేశానికి కీర్తి సాధించేందుకు కృషి చేయా లని అన్నారు.పాఠశాల యాజమాన్యం డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపాల్ అన్నిశ్రీధర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి రూరల్ : చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం నుంచి 24 వరకు వనపర్తి జిల్లాలో బాల కిష్టయ్య క్రీడా మైదానంలో జరుగుచున్న సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడల పోటీలను మంత్రి ప్రారంభించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షిత క్రిష్ణ మూర్తితో కలిసి రిలే టార్చ్ ర్యాలీ నిర్వహి ంచి బెలూన్లు వదలటంతో జిల్లాస్థాయి క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, మంచి వ్యక్తిత్వాన్ని ఇస్తుందన్నారు. ఇష్టమైన క్రీడను ఎంచుకొని శ్రద్ధ పెట్టి ఆడితే మంచి జీవితాన్ని ఇస్తుందని తెలిపారు. జిల్లాకు మెడికల్, ఫార్మసీ, ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నందున ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి విద్యార్థులు వస్తారని అందుకు అనుగుణంగా జిల్లాలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల క్రీడలను ప్రాథమిక స్థాయి నుంచి ఆడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేవిధంగా సకల సౌకర్యాలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ జిల్లా నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులను అందించడం జరిగిందన్నారు. వాలీబాల్ నుంచి యశ్వంత్, సేపక్ తక్రా క్రీడ నుంచి రాళ్ల నవత వనపర్తి జిల్లా వాసులే అని గుర్తు చేశారు. జిల్లాస్థాయి సీఎం కప్‌కు 14 మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే క్రీడలకు 14 మండలాల నుంచి దాదాపు 700 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. వాలీబాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, ఖో ఖో , బాడ్మింటన్, స్విమ్మింగ్ వంటి అంశాల్లో క్రీడలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఎస్పీ రక్షితకృష్ణమూర్తి మాట్లాడుతూ మండలస్థాయిలో గెలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే తన జీవితమే మారిపోతుందని తెలిపారు. క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీ.ఎఫ్.ఓ నవీన్ రెడ్డి, ఎ . ఎస్పీ ఆన ంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వీ. శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, జిల్లా యువజన క్రీడల అధి కారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు,వార్డుకౌన్సిలర్లు,పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ అందజేత..

రజక సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద రజక సంఘం జిల్లా కమి టీకి ప్రొసిడింగ్ అందజేశారు. అనంతరం రజక సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ రజక ఆత్మ గౌరవ భవనం స్థలం కేటాహిస్తూ మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ప్రొసిడింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగిందన్నారు. స్థలం కేటాయించడంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో రజక భవన నిర్మాణానికి భూమి పూజ మంత్రి చేతుల మీదుగా నిర్వహి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంగం జిల్లా నాయ కులు ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, జిల్లా కన్వీనర్ సింగరపు కొండయ్య, గౌరవ అధ్యక్షులు శ్రీనవాసులు గౌరవ సలహా దారులు లక్ష్మయ్య , మున్సిపల్ చెర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సలహాదారులు దసరాజుల శేఖర్, పట్టణ అధ్యక్షులు తినేటి ఆంజనేయులు , సత్యంధర్ , శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేయాలి



వనపర్తి రూరల్ : విద్యార్థులకు ఏకరూప దుస్తులు సిద్ధం చేయా లని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సూచి ంచారు. సోమవారం వన పర్తి పట్టణంలోని స్వామి రామానంద తీర్థ స్టీచ్చింగ్ సెంటర్ ను వనపర్తి జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజులు సందర్శించి ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థుల యొక్క ఏకరూప దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి వారీగా బాల బాలికల కొలతలకు సరిపోయే విధంగా యూనిఫార్మ్ ను సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాల విద్యాశాఖ సూచించిన డిజైన్స్ మాదిరిగానే బాలబాలికల దుస్తులను కు ట్టాలని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులందరికీ నూతన యూనిఫామ్స్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, జిల్లాలోని టైలర్ లందరూ కూడా మే 31వ తేదీ లోపల యూనిఫామ్ సిద్ధం చేసి పాఠశాలలకు చేరవేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం2023-24 ప్రారంభంలోనే ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పాఠశాల పునఃప్రారంభం రోజుననే విద్యార్థులకు అందజేసే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా 48,700 మంది విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతలు మొత్తం 97580 ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాల పరిధిలోని స్టిచ్చింగ్ సెంటర్స్‌ను సందర్శించి ఈనెల 31వ తేదీ నాటికి ఏకరూప దుస్తులు సిద్ధమయ్యే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

ఆత్మకూర్ : అమరచింత పట్టణంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ కోరారు. సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర్‌చింత మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందని, మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలు ఉన్నాయని ఆ పాఠశాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువు తాడానికి ఇతర ప్రాంతాలకు వెళుతున్నారన్నారు. విద్యార్థుల అవసరం మేరకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.

జిల్లాకు బయలుదేరిన క్రీడాకారులు



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం జరిగిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు సోమవారం ఉదయం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా స్థాయిలో క్రీడలలో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ , మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రత్నం, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, కౌన్సిలర్లు చెన్నయ్య ,రామకృష్ణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న హోంగార్డు



వనపర్తి రూరల్ : వనపర్తి డీఎస్పీ ఆఫీస్‌లో హోంగార్డు పని చేస్తున్న లక్ష్మణ్ ఆదివారం తన కూ తురిని బయటకు తీసుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో ఫరీద్ రైస్ మిల్‌వద్ద పర్సు దొరికింది. ఆ పర్సును పరిశీలించి చూడగా తులం న్నర బంగారం ,నాలుగు వెండి కడి యా లు న్నాయి. ఆ పర్సు లోపల ఆధార్ కార్డు, కొన్ని ఫొటోలు ఉన్నాయి. ఆధార్ కార్డ్ లో ఉన్న అడ్రస్ ఆధారంగా అట్టి వస్తువులు పాన్‌గల్ మండలం కదిరేపాడు గ్రామాని చెందిన నిర్మల భర్త మాధవ్‌లుగా గుర్తించారు వాటిని సోమవారం డీఎస్పీ ఆధ్వర్యంలో పోయినటువంటి వారికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ను హోంగార్డును డీఎస్పీ అభినందించారు.

గ్రూప్-1 మాక్ టెస్ట్‌లు

వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ సివిక్ సెంటర్ కోచింగ్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో టీఎస్ పీఎస్ నిర్వహించబోయే గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన ఉచిత మాక్‌టెస్టులు నిర్వహిస్తుందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. అర్హత గల మైనారిటీలు ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు బౌదులు, జైనులు ,పారాసికులు ఈ నెల 24 తేదీ లోపల కలెక్టర్ కార్యాలయం రెండవ అంతస్తు 207 రూమ్ నెంబర్ నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 25 జూన్ 1 జూన్ 8 న 3 విడుతలగా ఉచిత ఆన్లైన్ పరీక్షలు ఉంటాయని మిగతా వివరాల కోసం 7207854914 ను సంప్రదించాలని కోరారు.

ప్రజావాణికి పది ఫిర్యాదులు

వనపర్తిరూరల్ : సోమవారం నిర్మించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ రక్షిత కె మూర్తి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యల పై బాధితుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీస్‌ంలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులనుఆదేశించారు. ప్రజావాణి కార్యక్ర మంలో మొత్తం 10 ఫిర్యాదులు రాగా అందులో భార్యా భర్తలు సంబంధించిన ఫి ర్యాదు ఒకటి, పరస్పర గొడ వలకు సంబంధించి మూడు, భూ సమస్యలపైఆరు ఫిర్యాదు లు అందాయని తెలిపారు.

మామిడి తోట రైతులను ఆదుకోవాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ

వనపర్తి : ఈదురు గాలులు, అకాల వర్షాలతో దెబ్బతిన్న మామిడి తోట రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికి నష్టపరిహారం చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి మండలంలోని నాచహళ్లి, కడుకుంట్ల గ్రామాల శివారులలో దెబ్బతిన్న మామిడి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన వన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి : సర్పంచ్



పానగల్ : గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్, గ్రామ సర్పంచ్ శాంతమ్మ కోరారు. సోమవారం ప్రభుత్వం చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్ర మంలో భాగంగా సర్పంచ్ ఆధ్వర్యంలో మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో గ్రామస్తులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు శుభ్రపర్చడం, డ్రైనేజీలోని మురుగును తొలగించడం, చెత్తచెదారం తొలగించడం వంటి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని నినాదాలతో ర్యాలీ నిర్వహించామన్నారు.మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకుం దామన్నారు. గ్రామంలో చేపట్టే ప్రతి కార్యక్రమంలో గ్రామస్తులు భాగస్వా ములు కావాలని కోరారు. గ్రామ పంచాయతీకి 19 నెలల నుంచి పారిశుద్ధ్య, అభివృద్ధి విషయంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు తెలిపారు.ప్రభుత్వం వెంటనే గ్రామానికి చెల్లిం చాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి నర్మదా, వార్డు సభ్యులు , ప్రజాప్రతినిధులు , మహిళా సంఘాలు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణంలోని రెండు, ఎనిమిదో వార్డులో స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ ఇల్లు, పరిసర ప్రాంతాల్లోని చెత్త, పాత వస్తువులను, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాటిలో వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,మునిసిపల్ సిబ్బంది, కార్మికులు ,ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

అమరచింతలో...

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తొమ్మిదో వార్డులో మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ సహార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాత ప్లాస్టిక్ వస్తువులు ,పాత దుస్తులు, పాత వస్తువులు ప్రత్యేక ప్లాస్టిక్ డబ్బాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహమ్మద్ ఖాజా, మెప్మా కో ఆర్డినేటర్ యువరాజు , వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

హామీని నిలబెట్టుకోవాలి : రాష్ట్ర కార్యదర్శి



వనపర్తి రూరల్ : 2014లో వనపర్తి సభలో కేజీబీవీలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డీ. కృష్ణయ్యలు అన్నారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం కేజీబీవీ, యుఆర్ఎస్ సిబ్బంది కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీబీవీ, కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో మోహన్‌కు అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు సరిత, శ్రీలత, శ్యామల, రాధ, వెంకటమ్మ, గిరిజ, మహేంద్ర చైతన్య, కాంత, తేజస్విని, విజయలక్ష్మి, పద్మ ,మాలతి, జంబులయ్య, ప్రజా వాగ్గేయకారుడు రాజా, రాంప్రకాష్, హమీద్ ,బీ. వెంకటేష్, హనుమంతు ,చిరంజీవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష నిర్వహించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వినతి





ఆత్మకూరు : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆశా వర్కర్లకు పరీక్ష నిర్వహిస్తామన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సోమవారం పట్టణంలోనిప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆసుపత్రి సూపరిం టెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా పరీక్ష నిర్వహి స్తా మని పరీక్షల్లో ఉత్తీర్ణుల సాధించిన వారికి ఆశా ధ్రువీకరణ పత్రాలు ఇస్తా మని, ఫెయిల్ అయిన వారిని విధులు తొలగిస్తామనడం దారుణమన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మెడికల్ ఆఫీసర్‌కి అందజేశారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీహరి ,ఆశా కార్యకర్తలు నవనీత, బాలేశ్వరి, ఈశ్వరమ్మ , ఆకాంక్ష, గోపాలమ్మ , సరస్వతి, రేణుక, శ్యామల పాల్గొన్నారు.

కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు పరీక్ష నిర్వహిస్తామన్న ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తకోట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించి డాక్టర్ యాస్మిన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆశా కార్యకర్తలు 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇప్పటి వరకూ కనీస వేతనం చెల్లించకపోవడంతో ఇబ్బం దులకు గురవుతున్నారన్నారు.ఆశాలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,వేధింపులు అరికట్టాలని క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫార్మ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జే భాగ్య, మండల అధ్యక్షురాలు మంజుల, గీత, సంతోష, పుష్ప, శ్వేత, భాగ్యమ్మ, కాంచన, బుచ్చమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు తోడ్పాటు అందించండి

- మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్

కొత్తకోట : తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి మున్సిపాలిటీ అందించిన చెత్తబుట్టల ద్వారా.. వార్డుల వారీగా ప్రారంభిస్తున్న ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లకు అప్పజెబితే..డంపింగ్ యార్డ్‌కు పంపించి రైతులు,ప్రజలకు ఉపయోగపడే ఎరువులను తయారు చేసి ఉపయో గంలోకి తీసుకొస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఒకటవ వార్డులో మేరా లైఫ్.. మేరా స్వచ్ఛ షహెర్(నా జీవితం.. నా పరిశుభ్ర పట్టణం) కార్యక్రమాన్ని ప్రారంభించి ఆర్ఆర్ఆర్‌పై అనగా రెడ్యూస్ రేయూస్ రిసైకిల్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా..మున్సిపల్ చైర్‌పర్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మేరా లైఫ్.. మేరా స్వచ్ఛ షహేర్‌లో భాగంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. అక్కడ మీ ఇండ్లలో గల పాత పనికిరాని సామానును.. ప్రారంభించిన ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లకు అప్పజెప్పి కొత్తకోటను స్వచ్ఛ షహర్ అనగా పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. పాత న్యూస్ పేపర్లను, పుస్తకాలను, పనికిరాని ప్లాస్టిక్ వస్తువులను, అల్యూమినియం క్యాన్లను, ప్యాకింగ్ ఫ్యాబ్రిక్లను పనికిరాని రెక్సిన్లను ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లో వద్ద అప్పజెప్పి కొత్తకోట పరిశుభ్రతకు సహకారం అందించి స్వచ్ఛ షహర్‌గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,ఆర్పీలు పాల్గొన్నారు.



అక్రమాలను ఎండగడతాం : సీపీఐ జిల్లా కార్యదర్శి

ఆత్మకూర్ : అమరచింత మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై ఎండగడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి , మూడో వార్డు కౌన్సిలర్ కే విజయరాములు హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, అందులో మూడు కోట్ల 30 లక్షల లు సీసీ రోడ్ల నిర్మాణం చేపడ్తున్నారని, అధికార పార్టీ నాయకులకి పనుల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తూ , విపక్ష కౌన్సిలర్లకు విస్మరిస్తున్నారని విమర్శించారు. 8వ వార్డులో ఒకే పనికి రెండుసార్లు మంజూరు ఇచ్చారన్నారు. పనులను పర్యవేక్షిస్తున్న వనపర్తి డీఈ శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్తే.. ఆయన కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ మీ దిక్కున చోట చెప్పుకోండి అని దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డీఈ పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మున్సిపల్ కమిషనర్ అధికార ప్రతిపక్ష పార్టీలకు సంధానకర్తగా సమస్యను పరిష్కరించాలని, లేదంటే అమరచింత కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద నడిరోడ్డుపై బైటాయించి అక్రమాలను ప్రజలకు తెలియపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ అమరచింత పట్టణ కార్యదర్శి భాస్కర్ , మండల కార్యదర్శి అబ్రహం, ఏఐఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుతుబ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గీత, నాయకులు బాలస్వామి,లక్ష్మీనారాయణ,కుమార్, నరసింహ ,పద్మ పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ మోతిలాల్

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 20 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో డిఆర్డిఏ పీడీ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 02 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.



క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలు



కందనూలు : గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టు అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ తెలిపారు.సోమవారం నాగర్ కర్నూల్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు 20 మండలాల నుండి 86 జట్లకు మూడు రోజులపాటు క్రీడలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, బాక్సింగ్, రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నటరాజ్, స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు,రాష్ట్రస్థాయి అబ్జర్వర్ యాదయ్య గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులుసీతారాం నాయక్, శేఖర్, స్వరూప, మనీ, జ్ఞానేశ్వరి, పర్వతాలు, వెంకటేష్, సూర్యనారాయణ, మల్లయ్య, చంద్రకళ, శిరీష, రామన్ గౌడ్ ,జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర శెట్టి మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవోలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మృతునికి రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

బిజినేపల్లి : పిడుగుపాటు మృతునికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఇన్చార్జి కొత్తపల్లి కుమార్ డిమాండ్ చేశారు. మండలం వెల్గొండ గ్రామానికి చెందిన పాప కంటి రమేష్ పిడుగుపాటుతో మృతి చెందిన కారణంగా కుటుంబం పెద్దదిక్కు అయిన రమేష్ చనిపోవడం వల్ల కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో రోడ్డున పడింది. కావున ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఇన్చార్జి కొత్తపల్లి కుమార్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన రెవెన్యూ అధికారులు కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమైన అన్నారు. పాప కంటి రమేష్ కుటుంబాన్ని పర్యా వరణ విపత్తుల శాఖ వారు వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఆర్థికపరమైన సహాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతుని అంత్యక్రియ ఖర్చులకు బహుజన సమాజ్ పార్టీ నాయకులు రూ.. 4000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బోనాసి రామచందర్, అసెంబ్లీ అధ్యక్షులు బండి పృథ్వీరాజ్, బిజినపల్లి మండల అధ్యక్షులు పానుగంటి రామచందర్, కళ్యాణ్,అంజి, వెంకటరమణ, శ్రీనివాసులు, రాము, పాల్గొన్నారు.

నోముల జంగయ్యకు ఘన నివాళి



ఉప్పునుంతల : మండలం రాయిచెడు గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు నోముల జంగయ్య రెండో వర్ధంతి సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు నరసయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎల్ దేశ నాయ నిర్వహించారు. సందర్భంగా సోమవారం ఉదయం సమయంలో స్తూపం వద్దకు చేరుకొని జంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉద్దేశించి మాట్లాడుతూ.. జంగయ్య చిన్నతనం నుంచి చనిపోయే వరకు సీపీఐ(ఎం)జెండా వదలకుండా కార్యక్రమాలకు పార్టీ మీటింగులకు హాజరైతుండేవాడని తెలిపారు. నిత్యం ఎర్ర జెండా కోసం శ్రమిస్తూ కష్టపడుతూ ఉండేవాడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గొడుగు చంద్రయ్య, మండలం కార్యదర్శి ఎస్ మల్లేష్, సీపీఐ(ఎం) గ్రామ సెక్రెటరీ గొడుగు వెంకటయ్య, నోముల లింగమయ్య, ఇంజమూరి చంద్రయ్య, గ్రామ పెద్దలు ఇతరులు పాల్గొన్నారు.

చదువు ద్వారానే సత్వర సమాజాభివృద్ధి సాధ్యం



తెలకపల్లి : చదువు ద్వారానే సత్వర సమాజాభివృద్ధి ,సమ సమాజ స్థాపన సాధ్యమని మిషన్ ఎడ్యుకేషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సి ఎల్ ఆర్ విద్యాసంస్థలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గత 30 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, ప్రేరణ తరగతుల ముగింపు కార్యక్రమం విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు తమ కుటుంబ సభ్యులకు తోడ్పాటు అందిస్తూ తల్లిదండ్రులకు సహకరించాలని కోరారు. అదేవిధంగా తమకున్న జ్ఞానాన్ని పదిమందికి పంచడం ద్వారా నిజమైన విద్య సార్థకత ఏర్పడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డితో పాటు కళాశాలల అధ్యాపకులు వి భాస్కర్ రెడ్డి, ఎం రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో నకిలీలకు చెక్



పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో పంటల సాగులో అధిక దిగుబడి సాధించా లంటే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులను ఎంచుకోవడం ఎంతో కీలకం. ఆయా భౌగోళిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సమీప వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని, కృషి విజ్ఞాన కేంద్రాన్ని లేదా వ్యవసాయాధికారులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకుని కొనుగోలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి.అని మండల వ్యవసాయ అధికారి నాగరాజు పత్రిక ప్రకటన లో తెలిపారు. పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులను ఎంచుకోవడం ఎంతో కీలకం. ఆథీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేయడం ఉత్తమన్నారు. ఇలా కొనడం ద్వారా పంట నష్టం జరిగి నప్పుడు రైతులు వ్యవసాయ ఉన్నతాధికారులను సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చన్నారు.వానకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. అదేవిధంగా కొనుగోలు బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు.విత్తనాలు సాగు చేసిన అనంతరం మొలకెత్తే దశలో,పూతదశలో లోపాలు కనిపిస్తే వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు.

ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

తిమ్మాజిపేట : తన కూతుర్లకు ఈత నేర్పించాలనీ వెళ్లిన జానకి రాములు అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన తిమ్మాజిపేట మండలం నేరెళ్లపెల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు నేరెళ్లపెల్లి గ్రామానికి చెందిన జానకి రాములు(33) గ్రామంలోనే రేణుక అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. తన ముగ్గురు కూతుర్లను గ్రామ సమీపంలోని వ్యవసాయ భావి వద్దకు వెళ్లారు. అమ్మాయిలకు కొద్దిసేపు ఈత నేర్పాక వారిని బయటనే ఉంచి తాను బావిలో దూకాడు. నాన్న ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో ఆందోళన చెందిన అమ్మాయిలు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చారు. మృతుడి బట్టలు చెప్పులు బావి వద్దనే ఉన్నాయి. శవాన్ని వెలికి తీసేందుకు గ్రామస్తులు విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మృతుడికి భార్య రేణుక, ముగ్గురు కూతుర్లు ఉన్నారు.

రేవంత్ రెడ్డి ముఖంపై పెండ.. నాగర్‌కర్నూల్‌లో గొల్ల కురుమల ధర్నా..

కందనూలు : తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గొల్ల కురుమ, యాదవ సోదరులు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. ఇవాళ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గొల్ల కురుమలు, యాదవులు ధర్నా నిర్వహించారు. అంతేగాక రేవంత్ రెడ్డి పోస్టర్‌లోని అతని ముఖంపై దున్నపోతుల పెండ కొట్టి భారీ ర్యాలీ తీశారు. గొల్ల కురుమలు, యాదవులను కించపర్చేలా వ్యాఖ్యానించిన రేవంత్ రెడ్డి తమకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణి ఉన్నటా లేనట్టా....?

- అధికారులే గైరాజర్

నవతెలంగాణ - వంగూరు



మిగతా మండలాలతో పాటు కలెక్టరేట్ కార్యాలయంలో కూడా ప్రజావాణి పెట్టి ఎప్పటికప్పుడు ప్రజల యొక్క సమస్యలను పరిష్కరిస్తుంటే,

రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి ప్రోగ్రాం సోమ వారం పెట్టి ప్రజల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, వంగూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో నిబంధనలు ఉల్లంఘించి నిర్లక్ష్యం వహిస్తున్న ధోరణి కనిపిస్తోంది అని పలువురు చర్చిస్తున్నారు. అసలు ప్రజావాణి ఉన్నట్టా లేనట్టా.... వంగూరు తాహసిల్దార్ కార్యాల యంలో మాత్రం 16 శాఖలకు సంబంధించిన అధికారులు సమయం 12 దాటినా కూడా అధికారులు లేకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు తెలియజేస్తున్నారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు లేనప్పుడు ఫిర్యాదు దారులు ఎవరికి ఫిర్యాదు చేయాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి వంగూరు మండల తాహాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

రెండు కిలోల కంటే ఎక్కువ కట్ చేయడానికి వీలు లేదు : కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు

ధాన్యంలో కొంత తాలు వస్తున్నందున క్వింటాలుకు గరిష్టంగా రెండు కిలోల కంటే ఎక్కువ కట్ చేయడానికి వీలు లేదని ఆదేశించారు. రైస్ మిల్లర్లు చిన్న యంత్రాలు పెట్టి క్వింటాలుకు ఎంత బియ్యం వస్తుంది అనే బేరీజు వేయడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం దించుకోడం లేదని రైతుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి, అదనపు కలెక్టర్ మోతీలాల్ తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల యజ మానులు, పిఏసిఏస్ డైరెక్టర్లతో అత్య వసర సమావేశం నిర్వహించారు. మిల్లర్లు చిన్న యంత్రాలతో బియ్యం తీసి అవుట్ కమ్ బియ్యం చాలా తక్కువ వస్తుంది కాబట్టి క్వింటాలుకు 9 కిలోలు,



10 కిలోలు తగ్గించి తీసుకుంటాం లేకుంటే ధాన్యం లారీ నుండి దింపుకోము అనిన్ రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. ఈ సారి వరి పంటకు రోగం వచ్చి ఇప్పటికే నష్టపోయారని వారిని మరింత ఇబ్బందులకు గురి చేయవద్దని మిల్లర్లు సహకరించాలని కోరారు. ధాన్యంలో కొంత తాలు వస్తున్నందున క్వింటాలుకు గరిష్టంగా రెండు కిలోల కంటే ఎక్కువ కట్ చేయడానికి వీలు లేదని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత వానాకాలం సీజన్ లో మిల్లర్లు రైతుల వద్దకే వెళ్లి పోటీ పడి ధాన్యం తీసుకున్నారని, అప్పుడు లాభం వచ్చిందని కొని ఇప్పుడు నష్టం వస్తుందని రైతులకు మరింత కష్టం కలిగించడం క్షమార్హం కాదన్నారు. 8 రోజులైనా మిల్లర్లు ధాన్యం దించుకోవటం లేదని రైతులు బాధ పడుతూ ఫోన్ లు చేస్తున్నారని దీని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. విస్తృత చర్చ అనంతరం రైతులకు, ప్రభుత్వానికి ఇబ్బందులు కల్పించకుండా కలెక్టర్ సూచనల మేరకు గరిష్టంగా క్వింటాలుకు 2 కిలోల తగ్గింపు తో బియ్యం తీసుకోడానికి అందరూ రైస్ మిల్లర్లు ఒప్పుకున్నారు. మిల్లుల వద్ద ఉన్న ధాన్యం వెంటనే దింపుకుంటామని ఇక ముందు పొరపాట్లు చేయమని ముక్తకంఠంతో అంగీకరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, డిఏస్.ఓ మోహన్ బాబు,ఆర్‌టిఏ ఏర్రిస్వామి పి.డి.డి. ఆర్.డి.ఓ నర్సింగ్ రావు రైస్ మిల్లర్ల అసోసి యేషన్ అధ్యక్షులు రాజేష్, రమేష్, నరేష్, సుధాకర్ రావు, సింగిల్ విండో డైరెక్టర్లు పాల్గొన్నారు

అధికారులు, ఉద్యోగులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

- విద్యుత్ అధికారులు, ఉద్యోగుల సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట రూరల్ : నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు, గృహ వినియోగదారులకు కరెంటు సరఫరాలో ఎక్కడ అంతరాయం లేకుండా బాధ్యతగా విధులు నిర్వర్తిం చాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గంలోని విద్యుత్ అధికారులు, ఉద్యోగులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. మండలాల వారీగా సమీక్షించారు. పదర, ఉప్పర, బొమ్మనపల్లి, అచ్చంపేట, సింగారంపెద్దతండ సబ్ స్టేషన్ పనులు త్వరగా తిన పూర్తి చేయాలని ఆదేశించారు. సింగారం పెద్దతండా సబ్ స్టేషన్ కాంట్రాక్టర్ రావడం లేదని మరోసారి టెండర్ వేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అచ్చంపేట డిఈ శ్రీధర్ శెట్టి అన్నారు. వర్షాకాలంలో పిడుగులు, ఈదురు గాలులు, వర్షాలకు నియోజకవర్గంలో ఎక్కడ విద్యుత్ సమస్య , సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అధికారులు ఉద్యోగులు ప్రజల మధ్య ఉండి పనిచేయాలని, రైతులు, ప్రజల నుండి నయా పైసా తీసుకున్న వారిపై చట్టపరంగా చర్యలు ఉంటా యన్నారు. ప్రజలకు నిత్యంఅందు బాటులో ఉండా లని ఆదేశించారు. ఎవరు ఫోన్ చేసినా బాధ్యతగా సమా ధానం చెప్పి సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. నియోజక వర్గంలో ఇంకా కావాల్సిన స్తంభాలు, సబ్ స్టేషన్లు, ట్రాన్సార్మర్లు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికను తయారు చేసే ఇవ్వాలన్నారు. అట్టి నివేదికను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే మంజూరు చేయించడానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికారులను ఆదేశించారు. అక్కడి నుండే విద్యుత్ శాఖ ఆపరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. అచ్చంపేట సబ్ స్టేషన్ ను ఈ నెల 29న రాష్ట్ర మంత్రి హరీష్ రావు ద్వారా ప్రారంభం చేసుకుందామని దానికి సంబంధించిన పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా రైతు సమితి అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, డిఈ శ్రీధర్శెట్టి, అచ్చంపేట, కల్వకుర్తి ఏడీలు కామేశ్వంరావు, చంద్రశేఖర్, అచ్చంపేట, బల్మూర్, ఉప్పునుంతల, అమ్రాబాద్, వంగూర్ ఏఈలు ఆంజనేయులు, సుధాకర్, అమర్ సింగ్, రమేష్, మేఘనాథ్, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ యుఆర్ఎస్ ఉపాధ్యాయులు ఉద్యోగులకు బేసిక్ పే మంజూరు చేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ- కందనూలు

కేజీబీవీ యుఆర్ఎస్ ఉపాధ్యాయ ఉద్యోగులకు బేసిక్ పే మంజూరీ చేసి రెగ్యులరైజ్ చేయాలని లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేటు ఎదుట జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ కేజీబీవీలలో స్పెషల్ ఆఫీసర్ నుండి వర్కర్ వరకూ అందరూ మహిళా ఉద్యోగులే కష్టపడి పనిచేసి అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్ననూ ప్రభుత్వం నుండి సరైన గుర్తింపు లేక పనికి తగిన వేతనం ఇవ్వక



శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ సుప్రీంకోర్టు తీర్పుననుసరించి సమాన పనికి సమాన వేతనమివ్వాలని గత కొన్ని సంవత్స రాలుగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నప్పటికీ స్పందన కరువైందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కెజిబివి, యుఆర్ఎస్ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడ కేజీబీవీ యుఆర్ఎస్ ఉపాధ్యాయ ఉద్యోగులు బేసిక్ పే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలన్నారు. తదనంతరం కలెక్టర్ కు మెమో రాండం ను జిల్లా అందజేశారు. ధర్నాలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్,జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.నెహ్రూ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు, వివిధ ప్రజా సంఘాల నాయ కులు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందికొండ గీత మరియు అధిక సంఖ్యలోకుజీబీవి, యుఆర్ఎస్ ఉపాధ్యాయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి



పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో ఆశ వర్కర్లకు ఎగ్జామ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని హాస్పిటల్ జూనియర్ డాక్టర్ ప్రియం వాద కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 32 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు పనిచేస్తున్నారన్నారు. పభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు శ్రీదేవి, మమత, వెంకటమ్మ భీమమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : ఆశా వర్కర్లుగా ఏజెన్సీ ప్రాంతాల్లో 35 సంవత్సరాల నుంచి మైదాన ప్రాంతంలో 18 సంవత్సరాల నుంచి అనేక సర్వేలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చే ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహిస్తున్న మమ్మల్ని ఇప్పుడు ఆశా వర్కర్లకు పరీక్ష విధానాన్ని పెట్టి పాస్ అయినటువంటి వాళ్లకి తీసుకుంటామని అందులో ఉత్తీర్ణత కాలర్ అటువంటి వాళ్లను తొలగిస్తామని చెప్పడం దుర్మార్గం అని ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి ప్రమోదమ్మ ప్రభుత్వాన్ని వారు విమర్శించారు. బల్మూరు మండల కేంద్రంలోని హాస్పిటల్ ఆవరణలో డాక్టర్ ప్రశాంతి గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆశా వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు యాదమ్మ విజయమ్మ రుక్యాబేగం సునీత జగదాంబ జయమ్మ సోనాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఆశా వర్కర్లకు పరీక్ష విధానాన్ని పెట్టి పాస్ అయినటువంటి వాళ్లకి తీసుకుంటామని అందులో ఉత్తీర్ణత కాలర్ అటువంటి వాళ్లను తొలగిస్తామని చెప్పడం దుర్మార్గం మనీ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కళావతమ్మ ప్రభుత్వాన్ని వారు విమర్శించారు. సోమవారంమండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ మనస్వికకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆశా వర్కర్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి దశరథం, మండల పి హెచ్ సి అధ్యక్షురాలు రాణి, కరుణ సరిత రేణుక కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



ఐకెపి వీవోఏ లకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలుపుకోవాలి

కందనూలు : ఐకెపి వీవోఏ లకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలుపుకోవాలని రాష్ట్ర కోశాధికారి సుమలత అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి వివో ఎలా చేపట్టిన సమ్మె 35 వ రోజుకు చేరుకున్న సందర్భంగా ప్రభుత్వ యొక్క నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి సుమలత మాట్లాడుతూ గత 35 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్లే చలో కలెక్టరేట్ కార్యాలయం పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగా ధర్నాను విచ్ఛిన్నం చేయడానికి పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి వచ్చి అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని



ఆమె అన్నారు. అందులో భాగంగా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పోలీసులు ధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వివో ఎలా సంఘం గౌరవ అధ్యక్షులు వర్ధన్ పర్వతాలు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ ,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మండల అధ్యక్షురాలు సుమతి కృష్ణవేణి చందన సుగుణ తిరుపతమ్మ రుకుంబి అశోక్ రెడ్డి మల్లేష్ ధర్మయ్య వెంకటయ్య బాలస్వామి కృష్ణయ్య రమేష్ కృష్ణవేణి అలివేలా భాగ్య వెంకటమ్మ జ్యోతి రామస్వామి తదితరులు పాల్గొన్నారు

బిజినేపల్లి : మండలంలో ఐకెపి వివో ఎలా నిరవధిక సమ్మెలో భాగంగా ఈరోజు ఇలాంటి అంచనీయ సంఘటనలు జరగకుండా అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదు కానీ ఈరోజు తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం లో భాగంగా అందరు వీవో ఏలను అరెస్టు చేశారు. కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు బోనాసి శుభకర, మునిస్వామి ,ఎల్లాస్వామి, అన్నారం ,అనిత, శారద, రాజేశ్వరి, రేఖ తదితరులు పాల్గొన్నారు

నాటు సారా తరలిస్తున్న మహిళ అరెస్ట్

అచ్చంపేట రూరల్ : నిషేధిత నాటు సారాను విక్రయించడానికి తరలిస్తున్న మహిళను అదుపోలికి తీసుకొని ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరచుకోవడం జరిగిందని ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట మండల పరిధి లోని పల్కాపల్లిలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా దేవదారి కుంట తాండకు చెందిన శాలి అనే మహిళ తన స్కూటీ ద్విచక్ర వాహనముపై 20 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, కానిస్టేబుల్ ఉషారాణి పాల్గొన్నారని తెలిపారు.

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు: సీఐటీయూ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



శాంతియుతంగా వీవోఏలు సోమవారం చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ప్రభుత్వం పోలీసులచే ముందస్తు అక్రమ అరెస్టులు చేయిస్తే భయపడి లేదని అక్రమ అరెస్టులు కానీ, అరెస్టులు గాని మాకేమి కొత్త కాదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం వీవోఏల, సిఐటియుల చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని సిఐటియ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులను, మండల వివో ఎల సంఘం అధ్యక్షుడు వెంకటయ్యను తదితర వివోఏలను పెద్దకొత్తపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా గత 35 రోజులుగా నిరవధిక సమ్మెను చేస్తున్న వివో ఏ లను ప్రభుత్వం గుర్తించకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇది దుర్మార్గపు చర్యని ఆయన అన్నారు. వారిలో గండు వెంకటయ్య, రాజు, శ్రీనివాసులు ఉన్నారు.

కోడేరు : 36వ రోజు మండల కేంద్రంలో నిరవధిక సమ్మె లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో ముట్టడి కార్యక్రమా ని కి వెళుతుండగా వివోఏలను వెళ్ళకుండా అడ్డుకొని ముందస్తు అరెస్టులు చేయడం తగదని వివో ఎల జిల్లా అధ్యక్షులు కె. రాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే వివోఏలకు, ఓ బి లకు సరైన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు భీమయ్య ,కురుమూర్తి, మధు ,రాము, రవి , అర్జున్ ఓబి లు లక్ష్మి, ఈశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

తెలకపల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని వీవో ఏ ల సంఘం నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకు ముందస్తుగా జిల్లా, మండల సిఐటియు, మరియు వివో ఎ ల నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం దారుణమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోపాసు లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోపాస్ లక్ష్మణ్. సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎం విజయ్ గౌడ్ సిఐడియూ తెలకపల్లి మండలం అధ్యక్షులు బండారి హుస్సేన్ జీపి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ మహేష్ వివో ఎలా మండల కమిటీ సభ్యులు షాంపుల రామకృష్ణ. శ్రీశైలం పరశురాములు ఉన్నారు.

24న పాలెంలో విత్తన మేళా



బిజినేపల్లి : రైతులకు నాణ్యమైన విత్త నాలను అందించాలనే ఉద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం వారి ఆధ్వర్యంలో 24న విత్తన మేళా మరియు ప్రదర్శన నిర్వహించ నున్నట్టు పాలెం శాస్త్రవేత్త విలేకర్ల సమావేశంలో సోమ వారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పంటల రకాలకు సంబంధించిన నాణ్యమైన విత్తన రకాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తామన్నారు. కావున ఆసక్తి గల రైతులు బుధవారం 10:00 గంటలకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెంకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి అదే విధంగా రంగారెడ్డి జిల్లా నుంచి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రవేత్తల సూచనలను సలహాలను పాటించాలని కోరారు. తెలియజేశారు కార్యక్రమంలో డాక్టర్ ఎస్ వాణిశ్రీ ప్రధాన నూనె గింజల శాస్త్రవేత్త సిహెచ్ భరత్ భూషణ ఏరువాక కేంద్రం టి ప్రభాకర్ రెడ్డి కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాల్గొన్నారు

అరుణ్ కు సన్మానం

కందనూలు : అంతర్జాతీయ సాహిత్య సామాజిక సేవా సంస్థ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ శతాధిక కవి సమ్మేళనం కర్నూల్ కవితా వసంతంలో జిల్లా కేంద్రానికి చెందిన ఐబిటీ ఫిజిక్స్ ఫ్యాకల్టీ, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ సహాయ కార్యదర్శి ఫిజిక్స్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కొల్లి రమావతి,ఈశ్వరీ భూషణం, లలిత చిట్టే,హరి సర్వోత్తమ నాయుడు, భాగ్యలక్ష్మి, నారాయణ రెడ్డి , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజ శ్రీ ప్రధాన జిల్లా జడ్జ్ కోర్టు

నాగర్‌కర్నూల్

AS.No. 43 of 2022

మధ్య

m/s Sri Srinivasa Builders Hyderabad

..... వాది

మరియు

A.Janga Reddy (died)L.Rs

...... ప్రతివాదులు

నోటీసు

To.

R2 A.సుదర్శన్‌రెడ్డి S/o లక్ష్మారెడ్డి **age 63** సం॥లు వృత్తి-వ్యవసాయము R/o H.No.13-114 కల్వకుర్తి పట్టణం. నాగర్‌కర్నూల్ జిల్లా.

R4) A.మాలినిW/oవిజయమోహన్ రెడ్డి **age** 52సం॥లుR/o H.No.3-5-4,వివేకనందనగర్,కూకట్‌పల్లి హైద్రాబాద్.

R6). Y.మంజుల w/o మధుసూదన్‌రెడ్డి,వయస్సు 48 సం॥లుR/o H.No.17-1-391/C/145 సరస్వతినగర్,సైదాబాద్. హైదరాబాద్.

నా క్లయింటు అయిన M/S శ్రీ శ్రీనివాస బిల్డర్స్ హైద్రాబాద్.Reg.No.420 of 2001 at 18-4-2001 మేనేజింగ్ డైరెక్టర్ V.నాగిరెడ్డి S/o నర్సిరెడ్డి R/o సరూర్‌నగర్ గారు పైన తెలిపిన కోర్టులో గౌ॥వ రెండవ సీనియర్ సివిల్ జడ్జి మహబూబ్‌నగర్ తీర్పుపై అప్పీల్ వేసినారు.మీకు ఎన్నియో పర్యాయములు కోర్టు నోటీసులు పంపియున్నారు. కాని మీకు అట్టి నోటిసులు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తేది 08-06-2023 రోజు ఉదయం 10;30 గం॥లు మీరు స్వయం గా గాని లేదా న్యాయవాది ద్వారా గాని కోర్టులో హాజరు కాగలరు. లేని యెడల మీకు నోటీసు ముట్టినట్లు భావించి కేసును కోర్టులో ఉన్న రికార్డు ఆధారంగా తీర్మానించగలదు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.

ఇట్లు

A.Arjun RAO

అడ్వకేట్

అచ్చంపేట్

Cell:9440435947

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 మంగళవారం 23 మే 2023

అర్హులందరికీ నగదు వర్తింపజేయాలి

• రాష్ట్ర అధ్యక్షులు కిల్లెగోపాల్



ధరూరు : రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా అర్హులైన గొల్ల కురుమలకు గొర్రెలకు బదులు నగదు అందజేయాలని గొర్రెల,మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గద్వాల కలెక్టర్ కార్యాలయం ఎదుట గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కన్వీనర్ జీకే ఈదన్న అధ్యక్షతన లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో అక్రమాలు జరిగి లబ్ధిదారులకు సరైన న్యాయం జరగకపోవడం అనేక అక్రమాలకు తావివ్వడం మధ్యవర్తుల వల్ల లబ్ధిదారులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యతలేని గొర్రెలను పంపిణీ చేయడంతో మార్గం మధ్యలోనే చనిపోవడం, చనిపోయిన వాటికి సరైన ఇన్సూరెన్స్ కల్పించకపోవడంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందని ఆరోపించారు. రెండో విడుత గొర్రెల పంపిణీలో భాగంగా ఇప్పటికే డీడీలు తీసిన అర్హులైన వారందరికీ నగదు అందించాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ చేయాలని, 55 సంవత్సరాలు దాటిన గొర్ల కాపరులకు రూ. 6000 ఇవ్వాలని, గొర్ల మేపు కొరకు ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరండిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ వల్లూరు క్రాంతికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జీకే.ఈదన్న, దేవన్న,జి రాజు, మల్లేష్, గజేందర్ తిమ్మప్ప, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'



గట్టు : మండలం నందు కంటి వెలుగు కార్యక్రమం అలూర్, బాల్గేర తుమ్మలచేరువులో గ్రామాలలో సోమవారం 412మందిని పరిశీలించారు. 28 మందికి అద్దాలు అందజేశారు. 31 మందికి ఆర్డర్ గ్లాసులు పంపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలూర్‌లో డాక్టర్ తిమ్మప్ప ఏఎన్ఎం భారతి, ఆశాలు సాయి చరణ్, స్వర్ణలత , సూపర్వైజర్, ఏఎన్ఎం, డాక్టర్ సమీరా, కౌసర్ , బాలమ్మ , రావెల, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి : డీఎస్పీ



మక్తల్ : పెండింగ్ కేసులను పరిష్కరించాలని డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మక్తల్ సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా సర్కిల్ ఆఫీస్‌లోని గ్రేవ్ ఫైల్స్ ని పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడారు. పెండింగ్లో ఉన్న కేసులను న్యాయాధికారుల సమన్వయంతో వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. రాబోయే ఎలక్షన్‌లను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండి సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో సెన్సిటివ్ గ్రామాలపై నిఘా ఏర్పాటు చేయాలని, విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించేలా చూడాలని తెలిపారు. శాంతి భద్రత కాపాడడంలో రౌడీలు, సస్పెక్ట్స్, పాత నేరస్తులను తరుచుగా తనిఖీ చేస్తూ నిఘా ఉంచాలని సూచించారు. అలాగే దొంగతనాల నిర్మూల నకు నిరంతరం గస్తీ నిర్వహించాలని అన్నారు. ఆకస్మికంగా వాహనాల తనిఖీలు చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలో నకిలీ విత్తనాల సరఫరాపై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు తక్కువ ధరకి విత్తనాలు దొరుకుతున్నాయని నకిలీ విత్తనాలను, లూజ్ వితలను కొంటుంటారని అలాంటివి కొనకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే సైబర్ నేరాలు, సీసీ కెమెరాలు, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు తదితర సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సర్కిల్ ఆఫీస్ ఎదుట పోలీస్‌అధికారులు,సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ సీతయ్య, ఎస్ఐ పర్వతాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి పర్స సత్యనారాయణ



ధరూర్ : ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పర్స సత్యనారాయణ ఎనిమిదవ వర్ధంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ పర్స 1970లో సీఐటీయూ ఏర్పడిన సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడిగా, సింగరేణి కాలరీస్ యూనియన్ నాయకుడిగా, ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయ కుడిగా కార్మిక సమస్యలు పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. నిరంతరం కష్టజీవుల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన చివరి శ్వాస వరకు కార్మిక, కర్షకుల పక్షాన నిలబడిన వ్యక్తి అన్నారు. ఇలాంటి వ్యక్తులను కార్మిక వర్గం ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాల పైన సంఘటితంగా ఐక్యంగా పోరాటాలకు ముందుకుసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి, కార్యదర్శి వీవీ నరసింహ , సీఐటీయూ జిల్లా నాయకులు ఉప్పేరు నరసింహ , అంజి , గోవిందు , బాలు , పరుశరాం, శ్రీను, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్‌ల అందజేత

మరికల్ : మండల కేంద్రానికి చెందిన కిరణ్ సాయి మీసేవ నిర్వాహకులు ఎం కె ఆర్ టీమ్ రాజ్, జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ రెడ్డి, వైస్ ఎంపీపీ రవికుమార్ లు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాకారులకు ముప్పై ఐదు టీషర్ట్ లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంపీఓ బాలాజీ, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస రావు, జీ.రాజేష్, టీం లీడర్ వీ. బాల రాజ్, విద్యార్థి, విద్యార్థినులు తదిత రులు పాల్గొన్నారు.

వీవోఏల ర్యాలీ, ధర్నా

వనపర్తి : తమను సెర్ప్ ఉద్యోగులకు గుర్తించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని ఐకేపీ వీవోఏలు సోమవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. వీవోఏ ఉద్యోగుల సంఘం- సీఐటీయూ అనుబంధం- ఆధ్వర్యంలో గత 36 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. వనపర్తి మర్రికుంట నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు మండ్ల రాజు పుట్ట ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ , జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్ జిల్లా కమిటీ స భ్యులు నందిమల్ల రాములు వీవో ఏ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు దేవెందర్ స్వప్న అలివేలు శ్రీనివాస్ గౌడ్ సత్యం కవిత శాంత రవి చందు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి చేరుకోవాలి

నారాయణపేట టౌన్ : క్రీడాకారులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి చేరుకోవాలని పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం మైదానంలో జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను జెడ్పీ చైర్పర్సన్ కె. వనజ ఆంజనేయులుగౌడ్, అదనపు కలెక్టర్, ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి పేట జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జీ. అనసూయ, జిల్లా క్రీడల శాఖ అధికారి కృష్ణమాచారి, ఏ ఎం సీ చైర్ పర్సన్ జీ. జ్యోతి రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్ క్రీడలు

• జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

ధరూర్ : గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. సోమ వారం ఇండోర్ స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ సృజన, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలతో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చై ర్‌పర్సన్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు గాను మండల స్థాయి,జిల్లా సాయి, రాష్ట్రస్థాయి మూడు విభాగాలలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తిని కలిగి ఉండి పోటీలలో రాణించాలని అన్నారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ గ్రామీణ స్థాయినుంచి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి సి ఎం కప్ పోటీలలో పాల్గొనే విదంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడలు చాలా ముఖ్యమని మెరుగైన ప్రతిభ, ఆత్మ స్థైర్యంతో క్రీడాకారులు ఆటలాడుతూ టోర్నమెంట్‌ను జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో తీసుకు రావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఎస్పీ సృజన మాట్లాడుతూ వేసవిలో బాలబాలికలు క్రీడల్లో రాణించేందుకు సీఎం కప్ పోటీలు దోహదపడతాయని తెలిపారు. డీ విటమిన్ వల్ల బాలికల్లో ఎదుగుదల వస్తుం దని అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మా ట్లా డుతూ సీఎం చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో విద్యా ర్థులకు వేసవిలో క్రీడా పోటీలు నిర్వహించి వారిలోని ప్రతి భను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహి స్తున్నాం 'న్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ చైర్మన్ రామన్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, గ్రంథాలయ చైర్మన్ జంబూ రామన్‌గౌడ్, గట్టు తిమప్ప, వెంకట్రా ములు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..



ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్



ధరూరు : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వ ల్లూరు క్రాంతి అధికారుల ను ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 135 ఫిర్యాదులను స్వీక రించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులలో ఆసరా పింఛన్‌కు సంబంధించి 12 దరఖాస్తులు , భూ సమస్యల పై 114 దరఖాస్తులు , భూ సర్వే కు సంబంధించి 5 దర ఖాస్తులు , ఇతర సమస్యలపై 4 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు . సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలంపూర్ , రాజోలి , వడ్డేపల్లి , ధరూర్ మండలాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తాహసీల్దార్‌లతోమాట్లాడి సమస్యలు పరిష్కరి స్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాములు , ఏ ఓ యాదగిరి , సూపరింటెండెంట్ రాజు ,మదన్ మోహన్ ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్రప్రభుత్వం

• రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట సోమవారం ఉపాధి హామీ కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తుందని విమర్శించారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ పథకానికి ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ క్రమ క్రమంగా పథకం ఎత్తివేసే పనిలో పండిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి బడ్జెట్లో రూ.2 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన హక్కులను ప్రభుత్వం కలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు బిల్లులు సకాలంలో చెల్లించని కారణంగా కూలీలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు టెంట్లు, మెడికల్ కిట్లు పనిముట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ ఉపాధి కూలీలు గత సంవత్సరం చేసిన కూలీలకు డబ్బులు అందడం లేదని అన్నారు. పని ప్రదేశాలలో ప్రమాదవశాత్తు కూలీలు మరణిస్తే రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈజీఎస్ ఏపీడీ అంజయ్యకు సమర్పించారు. ఈ కార్యక్రమం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివ కుమార్, వెంకటేష్, జిల్లా నాయకులు జోషి, అశోక్ , వివిధ మండల ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

భూషణ్‌ను అరెస్ట్ చేయాలి : ఐద్వా జిల్లా కార్యదర్శి



ధరూరు : బీజేపీ ఎంపీ బీ. భూషణ్‌ను వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ . నర్మద డిమాండ్ చేశారు. సోమవారం గద్వాల పట్టణ కేంద్రంలో సంతకాల సేకరణ చేపట్టారు. గత కొద్ది రోజు లుగా మహిళ రేంజ్లర్ల ఢిల్లీ నడివీధుల్లో దీక్షలు చేస్తున్న ప్పటికీ ప్రభుత్వం కనీసం పట్టించుకోక పోవడం అన్యాయం అన్నారు. ఢిల్లీలో మహిళ మల్లయోధులుపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ చరణ్ సింగ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మన దేశానికి బంగారు పతకాన్ని తీసుకొచ్చిన మహిళ రేంజర్లకుజరిగిన అవమానాన్ని నిరసిస్తూ రేంజర్లపై లైంగిక వేధింపులకు పాల్ప డిన బీజేపీ ఎంపీని కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నిం చారు. మన దేశానికి సువర్ణ పథకాలు తీసు కొచ్చిన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని లైంగిక వేధింపులు హత్యలు, అత్యాచారాలు చేసిన వారిని బలపరిచే సంఘాలు పుట్టుకొచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోషులకు జైళ్ల కోర్టులు ఆశ్రమ నిలయాలుగా మారాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు విజయలక్ష్మి, మంగమ్మ, మ మత, అనూరాధ, రాధమ్మ, సరస్వతిభూతం అరుణకుమారిఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీ . యూఆర్‌ఎస్ సమస్యలపై జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చిందని , ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షులు కే. శివరాములు ప్రధాన కార్యదర్శి కే. బాలాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనాధ వెనుకబడిన బాలికలకు విద్యను అందించడం కోసం 2013 సంవత్సరంలో ఏర్పాటు చేయబడిన కస్తూరిబా బాలిక విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో పనిచేస్తున్న బోధన, బోధ నేతర సిబ్బంది సేవలను రెగ్యులర్ చేయాలని అప్పటి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి వారి యొక్క పోస్టు కనీస వేతనాన్ని చెల్లించాలని అన్నారు.పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులుఎం.వేణుగోపాల్,జిల్లాకోశాధికారి కే.భీమయ్య, కేజీబీవీ ఉపాధ్యాయులు శైలజ, వీణ పాల్గొన్నారు.

శంకుస్థాపన



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పబ్లిక్ హెల్త్ , మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో టీయూఎఫ్ఐడీసీ, ఎస్ డీ ఎఫ్ రూ.45 లక్షల నిధులతో సోమవారం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్‌పర్సన్ జీ. అనసూయ, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం. జ్యోతి రాజు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో .. గొంగళ్ల

ధరూరు : కేటీ.దొడ్డి: మండలంలోని కొండాపురం గ్రామంలో ఎలీషా వెడ్స్ అనిత వివాహ మహోత్సవానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ధరూర్ : ఇటీవలే గద్వాల పరిధిలోని లత్తిపురం గ్రామ చెందిన మాల పెద్ద రంగన్న, లక్ష్మి గార్ల గుడిసె విద్యుత్ షాక్‌తో కాలిపోయింది. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం వారికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి , తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, బీఆర్ఎస్ నాయకులు రాజారెడ్డి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సమీక్ష



ఊట్కూర్ : మండలకేంద్రర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జెన్ ఆరోగ్య సమితి సభ్యుల సమీక్ష సమావేశం గౌరవ ఎంపీపీ చైర్పర్సన్ అధ్యక్షతన జరిగింది. సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి మెంబర్ సెక్రెటరీ డాక్టర్ సాయిరాం, డాక్టర్ వంశీ, ఎంపీడీవో కాళప్ప, ఎంపీటీసీ హనుమంతు, ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్, పర్యవేక్షకులు నరసింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం ఆసు పత్రిలో మౌలిక వసతులు, సేవలు, అభివృద్ధి చే సేందుకు ఏ విధమైన ప్రణాళికలు చేయాలి తదితర అంశాలపై చర్చించారు. ఈ కమిటీ సమావేశం ప్రతి నెల మూడవ శనివారం ఆస్పత్రిలో నిర్వహించడం జరుగు తుందని కమిటీ సభ్యులందరూ హాజరుకావాలని తెలియజేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఐకేపీ వీవో ఏలు నిరవధిక సమ్మె 35వ రోజుకు చేరుకున్న సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో కలెక్టరేట్ ముందల ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కిల్లే గోపాల్ పాల్గొని వీవోఏలు చేస్తున్న సమ్మె న్యాయబద్ధం అని అన్నారు. ప్రభుత్వం వీవోఏ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 10 లక్షలు సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు.

సంఘసంస్కర్తకు ఘన నివాళి

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రముఖ సంఘ సంస్కర్త దళిత దీన జనాధారకుడు భాగ్యరెడ్డివర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ 22-5-1888న జన్మించారని, రాష్ట్రంలోనే కాక దేశం లోనే గొప్ప సంఘ సంస్కర్త గా పేరొందారని దళిత ఉద్యమ వైతాళికుడు బాల్యంలోనే రెడ్డి అనే పెట్టారని, దళితుల అభివృద్ధి కోసం, నిరక్ష్యారాశ్యత, జోగిని దురాచా రాన్ని, జంతుబలి తదితర దురాచా రాలకు వ్యతిరేకంగా ప్రచారం కొనసాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి అధికారి శ్వేత ప్రియదర్శిని, ఆర్డీఓ రాములు, డీపీఆర్ఓ చెన్నమ్మ, ఏవో యాదగిరి, రాజు, మదన్ మోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో ప్రతిభతో జీవితాలను మార్చుకోవచ్చు

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల పోటీలు ప్రారంభం

నవ తెలంగాణ వనపర్తి
చదువుతో పాటు తమకు ఇష్టమైన క్రీడల్లో శ్రద్ధపెట్టి ఆడితే తన జీవితాన్నే మార్చేస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మే,22 నుండి 24 వరకు వనపర్తి జిల్లా బాల కిష్టయ్య క్రీడా మైదానంలో జరుగుచున్న సి.యం. కప్ జిల్లాస్థాయి క్రీడల పోటీలను మంత్రి ప్రారంభించారు. సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షిత క్రిష్ణ మూర్తితో కలిసి రిలే టార్చ్ ర్యాలి నిర్వహించి బెలూన్లు వదలటంతో జిల్లాస్థాయి క్రీడలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, మంచి వ్యక్తిత్వాన్ని ఇస్తుందన్నారు. తనకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని శ్రద్ధ పెట్టి ఆడితే మంచి జీవితాన్ని ఇస్తుందని తెలిపారు. మనసు చంచలత్వంతో కాకుండా స్థిరంగా ఉండేందుకు క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు. గెలిచిన వారు సంబరాలు చేసుకొని ఓడిపోయిన వారితో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. అవతలి క్రీడాకారుల గొప్పతనాన్ని గుర్తించి గౌరవించాలన్నారు.



దానినే క్రీడా స్ఫూర్తి అంటారని తెలిపారు. ఒకప్పుడు వెస్టిండీస్ బౌలర్లు ఎంతో భయంకరమైన బౌలర్లు అయినప్పటికినీ సునీల్ గవాస్కర్ పట్టుదలను అతని ఆట గొప్పతనాన్ని గుర్తించి సునీల్ గవాస్కర్ ను మెచ్చుకునేదని ఉదహరించారు. వనపర్తి జిల్లాలో రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో జనాభా 1.5 లక్షలు దాటే అవకాశం ఉందన్నారు. జిల్లాకు మెడికల్, ఫార్మసీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నందున ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి విద్యార్థులు వస్తారు. అందుకు అనుగుణంగా జిల్లాలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని రకాల క్రీడలను ప్రాథమిక స్థాయి నుండి ఆడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు ఎదిగే విధంగా సకల సౌకర్యాలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ జిల్లా నుండి జాతీయ స్థాయి క్రీడాకారులను అందించడం జరిగిందన్నారు. వాలీబాల్ నుండి యశ్వంత్, సేపక్ తక్రా క్రీడ నుండి రాళ్ల నవత వనపర్తి జిల్లా వాసులే అని గుర్తు చేశారు. జిల్లాస్థాయి సి.యం కప్ కు 14 మండలాల నుండి వచ్చిన క్రీడాకారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. నీళ్ళు బాగా తాగుతూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ 3 రోజుల పాటు నిర్వహించే సి.యం. కప్ క్రీడలకు 14 మండలాల నుండి దాదాపు 700 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వాలీబాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, ఖో ఖో , బాడ్మింటన్, స్విమ్మింగ్ వంటి అంశాల్లో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రక్షిత క్రిష్ణ మూర్తి మాట్లాడుతూ మండల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయి పోటీలకు వచ్చిన క్రీడాకారులు అందరికి అభినందనలు తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు ప్రాధాన్యం కాదని క్రీడల్లో పాల్గొనడం చాలా ముఖ్యమైనది అన్నారు. చదువుతో పాటు ఇష్టమైన క్రీడల్లో రాణిస్తే తన జీవితమే మారిపోతుందని తెలిపారు. క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి.ఎఫ్. ఓ నవీన్ రెడ్డి, ఎ .ఎస్పీ ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వి. శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, ఆర్డీవో పద్మావతి, అందరూ జిల్లా అధికారులు, జడ్పీటీసి లు, ఎంపిపి లు, వార్డు కౌన్సిలర్లు పి ఈ టిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దళిత సమాజ ఉద్ధరణకు భాగ్యరెడ్డి శర్మ కృషి : కలెక్టర్

వనపర్తి : దళిత సమాజ ఉద్ధరణకు కృషిచేసిన గొప్పవ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అభివర్ణించారు. సోమవారం ఐడిఓసి. కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరాని కులాల ప్రజల్లో సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా వారిలో చైతన్యం కల్పించి, మాన్య సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలు స్థాపించి, వారి అభివృద్ధికి కృషి చేశారని ఆయన కొనియాడారు. బాల్య వివాహాలను నిర్మూలించడం, దేవదాసి, జోగిని వ్యవస్థలు వంటి దురాచారాలను నిర్మూలించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ దురాచారాలను రూపుమాపేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎంపీ బ్రిజేష్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

నవ తెలంగాణ -వనపర్తి
అంతర్జాతీయ అవార్డు గ్రహీతలైన మహిళ రెజ్లర్ల పై లైంగిక దాడులకు పాల్పడిన బిజెపి ఎంపీ, రెజ్లర ఫెడరేషన్ అధ్యక్షులు భూషణ్ చరణ్ సింగును వెంటనే అరెస్టు చేయాలని ఐద్వా వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఎంపీగా ఉంటూ, రెజ్లర్ ఫెడరేషన్కు అధ్యక్షులుగా గౌరవ బాధ్యతల్లో ఉన్న బ్రిజేష్ భూషణ్ మహిళా అథ్లెట్ల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ లైంగిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. ఆయనను కేంద్ర ప్రభుత్వం పదవి నుండి వెంటనే తొలగించాలని, అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. రెజ్లర్ల న్యాయమైన పోరాటానికి దేశమంతా సంఘీభావం తెలియజేస్తున్న కేంద్రం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మహిళలపై దాడులు పెరిగాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందనిఆరోపించారు. అంతర్జాతీయ అవార్డులు పొందిన రెజ్లర్లకే న్యాయం జరగనపుడు సాధారణ మహిళల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. దీనిపై ప్రధాని నోరు విప్పి రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ఐద్వా కమిటీ సభ్యులు రాజేశ్వరి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి..!

నవతెలంగాణ – వనపర్తి
2014లో వనపర్తి సభలో కేజీబీవీల సమస్యలను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి ప్రసాద్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం కేజీబీవీ, యుఆర్ఎస్ సిబ్బంది కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య మాట్లాడారు. కేజీబీవీలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, మినిమం బేసిక్ పే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీబీవీ, కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తానని కేసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని వారు విమర్శించారు. అన్ని అర్హతలు ఉండి, పరీక్ష ద్వారా ఎంపికైనా, వెట్టి చాకిరిని తలపించే విధంగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏవో మోహన్ కు అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవి ఉపాధ్యాయులు సరిత, శ్రీలత, శ్యామల, రాధ, వెంకటమ్మ, గిరిజ, మహేంద్ర చైతన్య, కాంత, తేజస్విని, విజయలక్ష్మి, పద్మ ,మాలతి,జంబులయ్య, ప్రజా వాగ్గేయకారుడు రాజా రాంప్రకాశ్, హమీద్ ,బి వెంకటేష్, హనుమంతు ,చిరంజీవి,గా.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు చేపట్టాలి

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని కెబిఎస్ బ్యాంకు ముందర కాంట్రాక్టర్లు మురుగు కలవ నిర్మించారు. కానీ నీరు పోవడానికి ఆస్కారం లేకుండా ఇష్టానుసారముగా నిర్మించడం వలన మురుగు కాలువ లో నీరు అక్కడే నిలిచిపోయి దుర్గంధపు వాసన వెదజల్లుతూ ఉన్నది. అలాగే ఉన్నచో దోమల బెడద ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రజలు వాపోవుచున్నారు. ఇందుకు సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం వలన ఇలాంటి పనులు జరుగుచున్నవని పట్టణ ప్రజలు వాపోవుచున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీరు పోయే విధంగా డ్రైనేజీ పనులు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి : వివిధ సమస్యలతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారుల సమస్యలను పరిశీలించి వెంకటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా మొత్తం (61) దరఖాస్తులు వచ్చాయి. అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం "తెలంగాణ సామాజిక ముఖచిత్రం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలకు సన్నద్ధ మయ్యే నిరుద్యోగ యువతకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సూచించారు. జిల్లా కలెక్టర్ తరుపున (200) పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం పారిశుధ్య కార్యక్రమాలలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారి డి.పి. ఓ. సురేష్ కుమార్ సేవలను గుర్తిస్తూ కలెక్టర్ సన్మానించారు. త్వరలో నిర్వహించే 9వ. విడత హరిత హారం కార్యక్రమానికి స్థల సేకరణ, ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ప్రాంగణంలో పోడవాటి మొక్కలను ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. గ్రీన్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని, యోగ, మెడిటేషన్ వంటివి రోజువారీ దినచర్యలో అలవాటు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా ప్రతి రోజు రెండు, మూడు గ్రామాలను సందర్శించాలని డి.పి. ఓ.కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, ఆర్. డి. ఓ.పద్మావతి, జెడ్.పి. సి. ఈ. ఓ. శ్రావణ్ కుమార్, డి.ఆర్. డి. ఓ. నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు చూపాలని ఫిర్యాదు

వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని పలుచోట్ల గత ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను పట్టాలిచ్చి స్థలాలు చూపడం లేదని అట్టి స్థలాలను లబ్ధిదారులకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో పేదలకు ఇండ్ల స్థలాలు చూపాలని తెలంగాణ ప్రజాసంఘాల వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర చారి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. వనపర్తి మండలం సర్వే నెంబర్ 974లో ప్రభుత్వ భూమి ఉన్నదని 2008 అక్టోబర్ 20న 360 మందికి ఇళ్ల స్థలాలు పట్టాలిచ్చారని ,అపాయపల్లి శివారు సర్వే నెంబర్ 143, 145 లో 325 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని వారు కలెక్టర్కు గుర్తు చేశారు. వారికి స్థలాలు చూపాలని ,గతంలో తహసిల్దారులకు, జిల్లా కలెక్టర్లకు ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చిన సర్వే చేయించి భూములు చూపలేదని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని ఇంకా స్థలం ఉన్నదన్నారు. కాబట్టి అట్టి స్థలంలో స్థలాలు చూపాలని కోరారు. నేటికీ స్థలం ఉన్నదని, ఈ స్థలాల్లో భూములు ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అర్హులైన పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. వెంటనే ఆ భూములు చదును చేయించి సర్వే చేయించి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు చూపాలని కోరారు. లేనిచో అట్టి స్థలాల లో గుడిసెలు వేసి జెండాలు పాతి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం అవుతామన్నారు.

కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ పథకం దేశానికి ఆదర్శం.

నవతెలంగాణ- కందనూలు
నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి, ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ లో వివాహం చేసుకున్నా వారికి, మిగతా వారికి మొత్తం 278 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన 28 మంది లబ్దిదారులకు 28 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దంపతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

పాత బస్టాండు ఓపెన్ చేయరా సారు..?

వనపర్తి : నిత్యం వందలాదిమంది ప్రయాణికులతో రద్దీగా ఉండే వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతాన్ని బస్సులు నిలిపే విధంగా ప్రయాణికులకు నిలువ నీడ కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రం అభివృద్ధిలో భాగంగా పాత బస్టాండ్ లోని నిర్మాణాలను కూల్చివేశారని అన్నారు. పాత బస్టాండ్ ప్రాంతంలో కొత్తగా బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేసి బస్సులు నిలిపేందుకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు. ఇదే విషయాన్ని జిల్లా ప్రజలు పలుమార్లు ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన మీనమేషాలు లెక్కబెడుతున్నారన్నారు. వచ్చేనెల జూన్ 15 తారీకు వరకు పాత బస్టాండ్ ఓపెన్ చేయకపోతే వనపర్తి బంద్ ప్రకటిస్తామని సతీష్ యాదవ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

ఆర్థిక సహాయం అందజేత

తిమ్మాజిపేట : మండలంలోని గ్రామానికి చెందిన ఘనపురం ఆంజనేయులు అనే (50) వ్యక్తి ఉదయం 4 గంటల సమయంలో బహిర్ భూమి కోసం ఇంట్లో నుండి బయటికి వెళ్తుండగా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలి అక్కడికక్కడే మరణించారు. దింతో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిద్ద బాలయ్య ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి అంత్యక్రియలకు రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. మృతుడికి భార్య అంజమ్మ ఓ కుమారుడు కుమార్తె ఉన్నారు. లక్ష్మయ్య, మాజీ అధ్యక్షులు చెన్నయ్య కమిటీ సభ్యులు గిద్ద రామస్వామి చిన్న చెన్నయ్య జోగు వెంకటయ్య, గిద్ద మాసయ్య జోగు నరసింహ మోత్యార్ వెంకట్ రాములు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

రేవల్లి : మండలం బండరావిపాకుల గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సభ్యులు మిద్దె రాజు దశదినకర్మకు హాజరై వారి కుటుంబాలకు రూ.50 వేలు సాయం అందించి పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భరోసానిచ్చారు. మంత్రి గారి వెంట జడ్పీటీసీ భీమయ్య, ఎంపీపీ సేనాపతి, వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, పార్టీ నేతలు రాజవర్ధన్ రెడ్డి, దొడ్డ రాములు, సలేశ్వరం, నర్సింహ, మిద్దె శ్రీరాములు, పానుగంటి విజయ్ మోహన్,పరశురాములు పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం

నర్వ : మండలంలో అవిశ్వాస తీర్మానం ట్రెండ్ కొనసాగుతోంది.పిఎసిఎస్ వైస్ చైర్మన్,ఇతర పాలకవర్గ సభ్యులు తిరుగుబాటు జెండా ఎగరవేసేందుకు ఏర్పాట్లను చేసుకున్నారు. తాజాగా నర్వ మండల పిఎసిఎస్ చైర్మన్ పై వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు అవిశ్వాసాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ తో పాటు పదిమంది పాలకవర్గ సభ్యులు సోమవారం డి సి ఓ కు అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు. ఈ తీర్మానాన్ని అందజేసిన వారిలో వైస్ చైర్మన్ లక్ష్మణ్ తో పాటు మరో 10 మంది డైరెక్టర్లు ఉన్నారు.